## సురేఖపై కేసులో.. నేడు కేటీఆర్ వాంగ్మూలం


**నాంపల్లి కోర్టులు:** కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు బుధవారం ప్రజాప్రతినిధుల కోర్టులో వాంగ్మూలం ఇవ్వనున్నారు. మేజిస్ట్రేట్ శ్రీదేవి ఆదేశాల మేరకు ఫిర్యాదుదారుడైన కేటీఆర్‌తోపాటు సాక్షులుగా ఉన్న తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్‌కుమార్ వాం గ్మూలాలను సైతం కోర్టు రికార్డు చేయనుంది. మంత్రి కొండా సురేఖ కోర్టుకు హాజరై తన మీద దాఖలైన ఆరోపణల గురించి వివరణ ఇచ్చేందుకు అవకాశాన్ని కల్పి స్తూ కోర్టు నోటీసుల్ని జారీ చేసింది.


# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12


## హిందూ వ్యతిరేక సర్కార్ సమాధానం చెప్పాలి

**ప్రభుత్వ తీరుపై 'ఎక్స్'వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం**



**హైదరాబాద్:** వివిధ హిందూ సంస్థల కార్యకర్తల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. హిందూ సంస్థల పట్ల, ఆ సంస్థల కార్యకర్తలపట్ల కాంగ్రెస్ - 2వ పేజీలో


బుధవారం, 23 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


# ఉద్యోగుల ఉద్యమ బాట

**కొత్త ప్రభుత్వమని 10 నెలలు వేచి చూశాం: జాయింట్ యాక్షన్ కమిటీ**

- సీఎంఆర్ఎఫ్‌కు మేం రూ.130 కోట్లు ఇచ్చినప్పుడు రెండురోజుల్లో సమావేశం అన్నారు
- ఇప్పుడు సీఎం రేవంత్, సీఎస్ కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు
- డీఏలు మరిచిపోయారు..జీపీఎఫ్‌లో ఉన్న డబ్బులు కూడా తీసుకునే పరిస్థితి లేదు
- జనవరిలో నల్లబ్యాడ్జీలతో విధులకు.. మౌన ప్రదర్శనలు,బైక్ ర్యాలీలు, మానవహారాలు
- జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి



టీఎన్జీవో కార్యాలయంలో జరిగిన టీజీ జేఏసీ సమావేశంలో నినాదాలు చేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలవుతున్నా పెండిం గ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీ జేఏసీ) ఆవేదన వ్యక్తం చేసింది. కొత్త ప్రభుత్వమని ఇన్నాళ్లూ వేచి చూశామని తెలిపింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రతి మంత్రి గడప తొక్కామని, తమ సమస్యలు సీఎం వద్దకు తీసుకెళ్లాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొంది. తమ డిమాండ్లు దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అపాయింట్‌మెంట్ కోరుతున్నా ఇవ్వడం లేదని వాపోయింది. సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రకటించింది. మంగళవారం టీఎన్జీవో కార్యాలయంలో టీజీ జేఏసీ (తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లతో కూడిన సంయుక్త కార్యాచరణ కమిటీ) విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల మొత్తం 51 డిమాండ్లు, అతి ముఖ్యమైన ఆరు డిమాండ్లకు సంబంధించి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం జేఏసీ చైర్మన్, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు - మిగతా 2వ పేజీలో

### సీఎం పేషీ ఉద్యోగులే సమస్యలపై ప్రశ్నిస్తున్నారు

'మా సమస్యలపై ఎక్కని గడప లేదు. సీఎం దగ్గరకు వెళదామంటే పేషీ అధికారులు అపాయింట్‌మెంట్ లేదని చెబుతున్నారు. కానీ అక్కడి ఉద్యోగులే డీఏ ఏమైంది? హెల్త్‌కార్డులు ఏమయ్యాయి? అని అడుగుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒకసారి కూర్చుని మాట్లాడితే మా సమస్యలు సగం వరకు పరిష్కారమవుతాయి. ఆయనపై విశ్వాసం ఉంది. ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తూ ఉద్యోగులకు ఊరటనిచ్చారు. ప్రమోషన్లు, బదిలీలు చేపట్టి మా పక్షాన నిలిచిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి. ప్రజా ప్రభుత్వంలో భాగం చేయాలి..' అని జేఏసీ నేతలు కోరారు.



## కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

**హైదరాబాద్:** విద్యుత్ ఛార్జీల అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్ళడం ఒక పెద్ద జోక్ అని, ఆయన ఒక జోకర్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం(అక్టోబర్22) మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, బీఆర్ఎస్‌పై విరుచుకు పడ్డారు. 'పార్లమెంట్‌లో ఒక్క సీటు రాకున్నా,అసెంబ్లీలో ఓడించినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటును పేదవాళ్ళకు మా ప్రభుత్వం ఇస్తోంది. కేంద్ర మంత్రులు సంజయ్,కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కి ఎంత నిధులు తెచ్చారు'అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

**పార్లమెంట్ సెంట్రల్‌హాల్ తరహాలో అసెంబ్లీ..**

'రూ. 49కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ అసెంబ్లీని ఆధునికీకరిస్తోంది. ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నాం?. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్ కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుంది. రెండూ ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుంది'అని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.





## దివాళా అంటూ దిక్కుమాలిన ప్రచారం

- అప్పులు.. వనరులు.. ఆర్థిక నిర్వహణలో తెలంగాణ టాప్
- 6 గ్యారంటీలు అమలు చేయలేక బీఆర్ఎస్‌పై విష ప్రచారం
- రాష్ట్ర ఆదాయం తగ్గి..కాంగ్రెస్ నేతల ఆదాయం పెరుగుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రం దివాళా అంటూ దిక్కుమాలిన ప్రచారం చేస్తోందని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో మండిపడ్డారు. వనరులు.. అప్పులు.. ఆర్థిక నిర్వహణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సూచీలు వెల్లడిస్తున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చలేక కేసీఆర్‌పై కాంగ్రెస్ బురద చల్లుతోందన్నారు. తమ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అర్థం లేని వ్యాఖ్యలతో తెలంగాణ - మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడి దారుణ హత్య



### బైక్‌పై వెళ్తుండగా ఢీకొట్టి.. కత్తితో దాడి

- స్వగ్రామానికి చెందిన వ్యక్తే నిందితుడు
- జగిత్యాలలో కలకలం.. ఎమ్మెల్సీ ధర్నా
- జీవన్‌రెడ్డికి పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఫోన్
- నా రాజకీయ జీవితానికి మంచి బహుమతి
- అవమానాలు భరించా.. పార్టీలో ఉండను
- 'క్షమించండి అన్నా'.. అంటూ ఫోన్ కట్
- మీకు.. మీ పార్టీకో దండం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో వ్యాఖ్య

**జగిత్యాల/నిజామాబాద్/హైదరాబాద్, అక్టోబరు 22:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడు మారు గంగారెడ్డి (58) దారుణ హత్యకు గురయ్యారు. జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఈ దారుణం జరిగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ అయిన గంగారెడ్డి.. నాలుగు దశాబ్దాలుగా జీవన్ రెడ్డికి రాజకీయంగా అనుచరుడిగా కొనసాగుతున్నారు. మంగళవారం ఉదయం తన సొంత గ్రామమైన జాబితాపూర్‌లో ద్విచక్ర వాహనంపై వెళుతున్న గంగారెడ్డిని అదే గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ గౌడ్ అనే యువకుడు కారుతో వెనుకనుంచి ఢీ కొట్టాడు. అదుపు తప్పి కిందపడిన గంగారెడ్డిని అందరూ చూస్తుండగానే కత్తితో ఛాతీతో పాటు కడుపులో విచక్షణారహితంగా - మిగతా 2వ పేజీలో

### జీవన్‌రెడ్డి వ్యవహారంపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:** జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంగారెడ్డి హత్యను పార్టీ సీరి యస్‌గా తీసుకుందని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విషయమై మహేష్‌కుమార్ గౌడ్ మంగళవారం(అక్టోబర్ 22) మీడియాతో మాట్లాడారు. 'పార్టీ నేత గంగారెడ్డి హత్య వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో మాట్లాడాను.జీవన్ రెడ్డి ప్రధాన అను చరుడు హత్యకు గురికావడంతో ఆయన ఆవేదనతో ఉన్నారు. జీవన్ రెడ్డి పార్టీ సీనియర్ నేత ఆయన ఆవేదనను అర్థం చేసుకుంటాం. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అవన్నీ త్వరలో పరిష్కారమవుతాయి. జీవన్‌రెడ్డి అంశాన్ని మంత్రి శ్రీధర్‌బాబుకు అప్పగించాం. ఆయన త్వరలో అన్ని సర్దుకునేలా చేస్తారు'అని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.



## కేటీఆర్.. నువ్వో బేవకూఫ్

- సీఎం రేవంత్‌ను తిడతావా?.. ఆయనను కెలుకుడెందుకు? తిడితే కేసులు పెట్టుడెందుకు?
- నీ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం
- బుర్రకు తెలివిలేక రేడార్ స్టేషన్‌కు భూమి కేటాయిస్తూ జీవో ఇచ్చినవా?
- నేను, సీఎం రేవంత్ నాటుకోడి తీరైతే.. నువ్వు బాయిలర్ కోడి టైపు: జగ్గారెడ్డి

2 లో

## నిర్మాత శివరామకృష్ణ అరెస్టు



- తెలంగాణ ఆర్కైవ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
- 84 ఎకరాల్ని కబ్జా చేసిన బూరుగుపల్లి
- 22 ఏళ్లుగా సర్కారు న్యాయపోరాటం
- శివరామకృష్ణను దోషిగా తేల్చిన సుప్రీం
- ఆర్కియాలజీ డైరెక్టర్ ఫిర్యాదు.. అరెస్టు

**హైదరాబాద్ సిటీ, అక్టోబరు 22:** నకిలీ పత్రాలు సృష్టించి, రూ.వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన కేసులో ప్రముఖ సినీ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణను ఓయూ పోలీసులు అరెస్టు చేశారు. శివరామకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఆర్కియాలజీ (ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) డిపార్టుమెంట్ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, బిల్డర్ లింగం గౌడ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన రాయదుర్గం పరిధిలోని సర్వే నంబర్ 46లో 83 - మిగతా 2వ పేజీలో

## ఎన్ఐసీ చేతికి 'ధరణి'

- మూడేళ్లపాటు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- నాలుగేళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ చేతికి భూ రికార్డుల నిర్వహణ
- ఈ నెల 29తో ముగియనున్న టెరాసస్ కంపెనీ గడువు




**హైదరాబాద్:** రాష్ట్రంలోని వ్యవసాయ భూముల రికార్డులను నిర్వహిస్తున్న ధరణి పోర్ట లేను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఇన్ఫర్మే టిక్స్ సెంటర్ (ఎన్ఐసీ)కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న టెరాసస్ కంపెనీ గడువు ఈనెల 29తో ముగియనున్న నేపథ్యంలో రానున్న మూడేళ్లపాటు ఈ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తు న్నట్లు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు. టెరాసస్ నుంచి - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 23 అక్టోబర్, 2024

# నిర్మాత శివరామకృష్ణ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల భూమిని సినీ నిర్మాత శివరామకృష్ణ కబ్జా చేశారని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ జరీనా పర్వీన్ ఈ ఏడాది ఆగస్టులో సీసీఎసలో ఫిర్యాదు చేశారు. దీనిపై జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. భూ కబ్జా కేసు కావడంతో దానిని ఓయూ పీఎసకు బదిలీ చేశారు. దర్యాప్తు ప్రారంభించిన ఓయూ పోలీసులు నిందితులను ఈ నెల 17న అరెస్టు చేశారు. కాగా, ఆర్కియాలజీ డిపార్టుమెంట్‌లో బహమనీ, దక్కన్ రాజవంశాలతోపాటు.. కుతుబ్‌షాహీ, ఆదిలా షాహీ, షాజహాన్ చక్రవర్తి కాలం నుంచి మెఘలులు, అసఫ్ జాహీల వరకు దాదాపు 43 మిలియన్ల విలువైన రికార్డులను కలిగి ఉంది. రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్న క్రమంలో రాయదుర్గంలోని 83 ఎకరాలు, ఇబ్రహీంపట్నం పరి?ధిలోని యాచారంలో 10 ఎకరాల భూమికి సంబంధించిన పహాణీ, సేత్వార్‌లు కనిపించకుండా పోయాయి. ఈ భూములను సినీ నిర్మాత శివరామృష్ణ కబ్జా చేసినట్లు గుర్తించారు.

**రికార్డ్ అసిస్టెంట్ సహకారంతో..**డిపార్టుమెంట్‌లో 1993 నుంచి రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.చంద్రశేఖర్‌ను శివరామకృష్ణ మచ్చిక చేసుకొని.. అతని సహకారంతో రికార్డుల్లోని పత్రాలను మాయం చేసినట్లు 2003లో గుర్తించారు. దాంతో అప్పటి ప్రభుత్వం చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు.. ఉన్నత న్యాయస్థానంలో కేసు వేసింది. అయితే చంద్రశేఖర్ ద్వారా పత్రాలు కొట్టేసిన శివరామకృష్ణ ప్రముఖ బిల్డర్ అయిన మారగోని లింగం గౌడ్ సహకారంతో వాటిని తన పేరున మార్చుకొని నకిలీ పత్రాలు సృష్టించి ఆ 83 ఎకరాల భూమి తనదేనని పత్రాలను కోర్టుకు సమర్పించాడు. కొన్నేళ్లుగా న్యాయస్థానంలో ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తున్న క్రమంలో కేసు సుప్రీంకోర్టుకు చేరింది. 22 ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం దేశ అత్యున్నత న్యాయస్థానం శివరామకృష్ణను దోషిగా తేల్చింది. ఈ నేపథ్యంలో నిందితుడు శివరామకృష్ణను ఓయూ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ప్రస్తుతం అక్కడ భూమి ధర ఎకరం రూ.100 కోట్లు ఉంటుందని అంచనా. ఈ లెక్కన రూ.8,300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసినట్లు అధికారులు తేల్చారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉంది. ఈ కబ్జా పథకంలో ఎంతమంది ఉన్నారు? ఎవరెవరి పాత్ర ఏంటి? అని తేల్చే పనిలో ఓయూ పోలీసులు నిమగ్నమయ్యారు. యాచారంలో కబ్జాకు గురైన 10 ఎకరాలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిసింది.

# ఏఈవోలపై కొరడా

- 160 మంది అధికారుల సస్పెన్షన్
- రైతు బీమా మృతుల నమోదు జాప్యంతోనే
- వ్యవసాయశాఖ డైరెక్టరేట్ ఉత్తర్వులు జారీ
- ఏఈవోల ధర్నా.. కక్షసాధింపేనని ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబరు 22:** రాష్ట్రవ్యాప్తంగా 160 మంది వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవోల)పై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. వారిపై సస్పెన్షన్ వేటు వేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ బి. గోపి ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 21 తేదీన ఏఈవోలకు వ్యక్తిగతంగా జారీచేసిన సస్పెన్షన్ ఉత్తర్వులు మంగళవారం వారికి చేరాయి. జిల్లా వ్యవసాయశాఖ అధికారులతోపాటు కలెక్టర్లకు కూడా ఉత్తర్వులు పంపించారు. రైతుబీమా పోర్టల్‌లో మరణాల నమోదులో ఆలస్యానికిగాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రైతు బీమా మార్గదర్శకాల ప్రకారం.. రైతులు ఏ కారణంతో చనిపోయినా, వెంటనే వారి వివరాలు సేకరించి, పోర్టల్‌లో నమోదుచేసి నష్టపరిహారం కోసం ఎల్‌ఐసీకి పంపించాల్సి ఉండగా, ఏఈవోలు వి?ధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్‌కు గురైన ఏఈవోలు అనుమతి లేనిదే తాము పనిచేసే ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదని, స్థానికంగా ఉండాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనటం గమనార్హం. కాగా.. ఈ చర్యను నిరసిస్తూ రాష్ట్రం నలుమూలాల నుంచీ పలువురు ఏఈవోలు హైదరాబాద్‌లోని వ్యవసాయ కమిషనరేట్‌కు చేరుకుని ధర్నా చేపట్టారు. ఉన్నతాధికారులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖ ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సస్పెన్షన్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల్లోని వ్యవసాయ శాఖ కార్యాలయాలు, రైతు వేదికల వద్ద కూడా ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఎలాంటి సంజాయిషీ తీసుకోకుండానే 160 మందిపై ఏకపక్షంగా వేటు వేయడమేంటని ఏఈవోల సంఘం అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ బి. రాజ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ క్రాప్ సర్వే విషయంలో ఉన్నతాధికారులతో విభేదించినందుకే, ఏఈవోలను సస్పెండ్ చేసి కక్షసాధిస్తున్నారని ఆరోపించారు. ఏఈవోలపై సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాజ్‌కుమార్ హెచ్చరించారు.

# ఎన్ఐసీ చేతికి 'ధరణి'

(మొదటి పేజీ తరువాయి)

పోర్టల్ నిర్వహణ చేపట్టేందుకు నెల రోజుల సమయం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబర్ 30 నుంచి మూడేళ్లపాటు ధరణి పోర్టల్‌ను ఎన్ఐసీ అధికారికంగా నిర్వహించనుంది. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత 2020 అక్టోబర్ 29 నుంచి ఐఎల్ఎఫ్ఎస్ (ఆ తర్వాత టెరాసస్‌గా మారింది)కు రికార్డుల నిర్వహణ బాధ్యత అప్పగించగా నాలుగేళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం పరిధిలో పనిచేసే ఎన్ఐసీకి తెలంగాణలోని భూముల రికార్డుల బాధ్యత అప్పగించడం గమనార్హం. ఈ మార్పుపై ఈ నెల 26న జరిగే కేబినెట్ భేటీలోనూ చర్చించనున్నట్లు రెవెన్యూ వర్గాలంటున్నాయి. దీంతోపాటు కొత్త రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్‌వోఆర్) చట్టం ముసాయిదాపైనా మంత్రివర్గం చర్చించి ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రెవెన్యూ సిబ్బంది ఉండేలా మొత్తం 10,954 భూరక్షక్ (పేరు అధికారికంగా నిర్ణయించాల్సి ఉంది) పోస్టులకు కూడా మంత్రివర్గం అనుమతివ్వను ందని రెవెన్యూ వర్గాలు పేర్కొన్నాయి.

**స్వదేశీ సంస్థ చేతుల్లోకి 'ధరణి': పొంగులేటి**

ఇప్పటివరకు విదేశీ క్రంపెనీ అయిన టెరాసస్ చేతిలో ఉన్న ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను స్వదేశీ సంస్థ అయిన ఎన్ఐసీకి అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు తొందరపాటు నిర్ణయాలతో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ రైతాంగం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొందని... తెలంగాణలోని 1.56 కోట్ల ఎకరాల భూమిని విదేశీ కంపెనీకి తాకట్టు పెట్టారని పొంగులేటి ఆరోపించారు.

# ఉద్యోగుల ఉద్యమ బాట

(మొదటి పేజీ తరువాయి)

విలేకరులతో మాట్లాడారు.

**డీఏలు, హెల్త్‌కార్డులు ఏమయ్యాయి?**

'ఉద్యోగుల డిమాండ్లు, పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్, ఇతర సమస్యలపై సమావేశంలో చర్చించాం. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ఈ నెల 26న జరిగే కేబినెట్ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మంత్రివర్గ భేటీలో ఉద్యోగుల సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోకుంటే నిరసనలతో కూడిన కార్యాచరణతో ముందుకెళ్తాం. ప్రత్యేక తెలంగాణలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులు నేడు తమ సమస్యలకు సంబంధించి ప్రభుత్వంపై పోరాటం చేయాల్సి వస్తోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఐదు డీఏలు ఇస్తామన్న హామీ ఏమైంది? జీపీఎఫ్‌లో ఉన్న డబ్బులను కూడా తీసుకునే పరిస్థితి లేదు. పీఆర్సీ ముచ్చటే లేదు. ఉద్యోగుల భాగస్వామ్యంతో హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరినా దాని ఊసేలేదు. హెల్త్‌కార్డులు ఇస్తామని తెచ్చిన జీవో ఏమైందో చెప్పాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఉద్యోగులు, పెన్షనర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో వరదలు వస్తే ఉద్యోగులమంతా ఏకమై ప్రభుత్వానికి (సీఎంఆర్ఎఫ్) రూ.130 కోట్లు ఇచ్చాం. అప్పుడు రెండురోజుల్లో సమావేశం పెడతామన్నారు. ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉంటున్న ఉద్యోగులకు, ప్రభుత్వం కూడా అదే విధంగా ఉండాలి. జేఏసీ ఏ పార్టీకీ కొమ్ముకాయదు. ఉద్యోగుల సమస్యలపై మాత్రమే పోరాటం ఉంటుంది..' అని జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లివీ..**

1. 2022 జూలై 1 నుంచి పెండింగ్‌లో ఉన్న ఐదు కరువు భత్యాలు (డీఏ)లు వెంటనే విడుదల చేయాలి. బకాయిలను నగదు రూపంలో చెల్లించాలి.
2. 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలి, ఇ-కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలి. ట్రెజరీ విభాగం ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించాలి.
3. అన్ని ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు/చర్చలు ఇప్పటికే పూర్తయినందున ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీ సిఫార్సుల నివేదిక తెప్పించుకుని అమలు చేయాలి.
4. ప్రభుత్వం, ఉద్యోగులు/ పెన్షనర్లు సమాన సహకారంతో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలు చేయాలి.
5. కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్-యూపీఎస్ ) స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ ( ఓపీఎస్) పథకాన్ని పునరుద్ధరించాలి.
6. జీవో-317 సమీక్షించాలి.317 జీవో బాధితులు కోరుకునే చోటకు బదిలీ చేయాలి. ఖాళీల లభ్యత కోసం అడగకుండా, వీలైనంత త్వరగా వెబ్‌సైట్ ద్వారా లేవనెత్తిన అన్ని ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలి.

**ఉద్యోగుల కార్యాచరణ ఇలా...**

- ఈ నెల 23 నుంచి 30 వరకు టీజీ జేఏసీ జిల్లా కమిటీల ఏర్పాటు
- 28న సీఎం, సీఎస్‌లకు కార్యాచరణ లేఖ అందజేత
- నవంబర్ 2న జేఏసీ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలతో జిల్లా కలెక్టర్లకు కార్యాచరణ లేఖ అందజేత
- 4, 5 తేదీల్లో ర్యాలీలతో జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులకు వినతిప్రతాల సమర్పణ
- 6న టీజీ జేఏసీ కార్యవర్గ సమావేశం
- 7 నుంచి డిసెంబర్ 27 వరకు ఉమ్మడి పది జిల్లాల్లో ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన సదస్సులు
- జనవరి 3, 4 తేదీల్లో నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు. భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన
- 21న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మౌన ప్రదర్శనలు,
- 23న రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీలు, 30న రాష్ట్ర వ్యాప్తంగా మానవహారాలు

# కేటీఆర్.. నువ్వో బేవకూఫ్

**హైదరాబాద్, అక్టోబరు 22:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి.. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. కేటీఆర్ ఒక బేవకూఫ్ అని అన్నారు. కేటీఆర్ సోషల్ మీడియా బ్యాచ్.. దండుపాళ్యం గ్యాంగ్‌లా మారిందంటూ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌ని హౌలా అని మాట్లాడుతుంటే తామెందుకు ఊరుకుంటామని ప్రశ్నించారు. సీఎం ఏది మాట్లాడినా వక్రీకరించే పనిలో కేటీఆర్, హరీశ్ ఉన్నారని విమర్శించారు. "సీఎంను తిట్టుడెందుకు? ఆయన తిడితే కేసులు పెట్టుడెందుకు? రేవంత్‌రెడ్డి కేటీఆర్ లెక్క అయ్యపేరు చెప్పుకొని సీఎం కాలేదు. ఆయనకు ఫుట్‌పాత్ నుంచి తెలుసు. నేను కూడా ఫుట్‌పాత్ నుంచి వచ్చినోడినే. కేటీఆర్‌కు ఇవన్నీ తెలియకుండా కేసీఆర్ నాజూకుగా పెంచిండు. నేను, సీఎం రేవంత్‌రెడ్డి నాటుకోడి తీరైతే.. కేటీఆర్ బాయిలర్ కోడి టైపు" అని జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. దామగుండంలో రేడార్ స్టేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ శంకుస్థాపన చేయడంపై కేటీఆర్ చిన్నపిల్లాడిలా మాట్లాడుతున్నారన్నారు. ఆయనకు రాజకీయ జ్ఞానం ఉందో, లేదో కూడా అర్థం కావట్లేదన్నారు. దామగుండాన్నే నేవీ ఎందుకు ఎంచుకుందో కేటీఆర్‌కు తెలుసా? అని ప్రశ్నించారు. ఈస్టేషన్ నుంచి వెయ్యి కిలోమీటర్ల వర కు నేవీ సిగ్నల్స్ పంపిచే అవకాశం ఉంటుందన్నారు.

**చెట్లున్న విషయం అప్పుడు గుర్తులేదా?**

దామగుండంలో రేడార్ స్టేషన్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం భూమిని కేటాయించినప్పుడు అక్కడ 9 లక్షల చెట్లు ఉన్న విషయం కేటీఆర్‌కు గుర్తులేదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. అన్ని లక్షల చెట్లు పోతాయని తెలిసి కూడా ఎందుకు జీవో ఇచ్చారని నిలదీశారు. రేడార్ స్టేషన్ కోసం ఎన్ని చెట్లను తొలగిస్తే అంతే సంఖ్యలో చెట్లను పక్కన నాటాలని ఆ జీవోలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. "పదేళ్లపాటు రాజభోగాలు అనుభవించిన కేటీఆర్.. ఇప్పుడవన్నీ దూరం కావడంతో పిచెక్కి మాట్లాడుతున్నడు. మూసీ అక్కడే పుట్టిందంటున్న కేటీఆర్‌కు.. భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పుడు ఆ సంగతి గుర్తుకు రాలేదా?" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని నాలుగైదు రాష్ట్రాలకు ఎన్నికల ఫండింగ్ చేసిన కేటీఆర్ తమపై నిందలు వేయడమేంటని ప్రశ్నించారు."కర్ణాటక ఎన్నికల సమయంలో కుమారస్వామికి మీరు డబ్బులు పంపలేదా? నవీన్ పట్నాయక్‌కూ ఫండింగ్ చేయలేదా? కేజ్రీవాల్‌కూ ఫండింగ్ చేసినందుకే కదా మీ చెల్లెల్ని బీజేపీ జైల్లో పెట్టింది? మేము ఎదురుదాడి చేయట్లేదని తమాషా చేస్తున్నవా? కంట్రోల్‌లోనైనా ఉండు.. లేకుంటే బేవకూఫ్ మాటలు బంద్ పెట్టుకో" అంటూ కేటీఆర్‌ను జగ్గారెడ్డి హెచ్చరించారు.

# దివాళా అంటూ దిక్కుమాలిన ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ రిజర్వు బ్యాంకు నివేదికలు, కాగ్ గణాంకాలు, ఆర్థిక మండలి నివేదికలు, ఆర్థిక వేత్తల విశ్లేషణలన్నీ తెలంగాణ ఆర్థిక సౌష్టవం, పటిష్టతను పదేపదే నిరూపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచురించిన సామాజిక ఆర్థిక నివేదికలో కూడా పదేళ్లుగా తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని గణాంకాలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. సొంత ఆదాయం సమకూర్చుకోవడంలో తెలంగాణ ఎప్పుడూ దేశంలో అగ్రస్థానంలోనే ఉందన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితి దాటకుండా అప్పుల విషయంలో గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించిందన్నారు.

**నీచ ప్రచారాలను సహించేది లేదు**

తన వ్యక్తిత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్న వారిని వదిలి పెట్టేది లేదని కేటీఆర్ హెచ్చరించారు. తన వ్యక్తిత్వ హననం చేసేలా ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో చేసే నీచ ప్రయత్నాలపై ఇకపై కఠినంగా వ్యవహరిస్తానని చెప్పారు. రాజకీయ విమర్శల పేరిట ఆధారాలు లేకుండా నీచమైన వ్యాఖ్యలు చేసేవారికి కొండా సురేఖపై వేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావా ఒక గుణపాఠం కావాలన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గుతుండగా, కాంగ్రెస్ నాయకుల ఆదాయం భారీగా పెరుగుతోందన్నారు.

**అదుపు తప్పిన శాంతిభద్రతలు**

కొద్ది నెలలుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పా యని జనం చేస్తున్న ఆందోళనలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రుజువు చేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ఇకనైనా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతోపాటు సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటలో గతేడాది అక్టోబర్‌లో శంకుస్థాపన చేసిన ఐటీ పార్క్ టవర్ పనులు 11 నెలలుగా ఒక్క అంగుళం కూడా ముందుకు కదలడం లేదన్నారు.

# 25న ఇందిరాపార్క్ ధర్నాను విరమించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు తీసుకురాని కిషన్‌రెడ్డి ఇప్పుడు ధర్నాకు పిలుపు నివ్వడం ఏమిటో ఆయన ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో బీజేపీకి చెందిన ముగ్గురు ఎంపీలు, ఒక కేంద్రమంత్రి ప్రాతిని ధ్యం వహిస్తున్నందున.. కేంద్రంతో చర్చించి హైదరాబాద్ జీవనరేఖగా భావించే మూసీ పునరుజ్జీవానికి రూ.10 వేల కోట్లు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును సమర్థిస్తున్న బీజేపీ ఇక్కడ మూసీ అభివృద్ధి ప్రాజెక్టును ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు.

# హిందూ వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్ సమాధానం చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తీరుపై కిషన్‌రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్'వేదికగా విరుచుకుపడ్డారు. 'ఇది కుట్రా? లేక ద్వేషమా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని హిందూ వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలి'అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 'ముందుగా...భారతీయ న్యాయసంహిత సెక్షన్ 176, సెక్షన్ 173 నిబంధన కింద 3 క్రిమినల్ కేసులకింద ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన పోలీసులు..సోమవారం అర్ధరాత్రి సమయంలో..ఆ ఎఫ్ఐఆర్‌లో మార్పులు చేసి సెక్షన్ 109 (హత్యాయత్నం)ను చేర్చారు. ఇది హిందూ సంస్థల సభ్యులను హింసించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచనను తెలియజేస్తోంది'అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# 25న ఇందిరాపార్క్ ధర్నాను విరమించుకోండి

**కిషన్‌రెడ్డికి మంత్రి సీతక్క హితవు**

**హైదరాబాద్:** బీజేపీ నేతలు ఈ నెల 25న ఇందిరాపార్కు వద్ద తలపె ట్టిన ధర్నాను విరమించు కోవాలని, గత పదేళ్లలో మూసీ ప్రక్షాళనకు, మూసీ ప్రాంత ప్రజల సంక్షేమం, ఉపాధికి నయా పైసా కేటాయించని కేంద్రం ఎదుట ధర్నా చేయాలని మంత్రి సీతక్క హితవు పలికారు. యూపీఏ హయాంలో మూసీ ప్రక్షాళనకు రూ.335 కోట్లు మంజూరు చేస్తే, మోదీ పాలనలో పైసా మంజూరు కాకపోయినా కిషన్‌రెడ్డి ఎందుకు పెదవి విప్పలేదని మంగళవారం ఓ ప్రకటనలో నిలదీశారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడి దారుణ హత్య


(మొదటి పేజీ తరువాయి)

పొడిచాడు. అనంతరం నిందితుడు సంతోష్ గౌడ్ తన చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను కొద్ది దూరంలో పడేసి వేరే కారులో అనుచరులతో కలిసి పారిపోయాడు. తీవ్రంగా గాయపడిన గంగారెడ్డిని కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని గంగారెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం జగిత్యాల-ధర్మపురి ప్రధాన రహదారి ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సైతం ధర్నాలో పాల్గొని పోలీసుల తీరుపై మండిపడ్డారు. అక్కడికి చేరుకున్న ఎస్పీ అశోక్ వారితో మాట్లాడారు. కాగా, జాబితాపూర్ గ్రామానికే చెందిన నిందితుడు సంతోష్ గౌడ్, గంగారెడ్డిల మధ్య వ్యక్తిగతంగా విభేదాలున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎసలో ఉన్న సంతోష్ గౌడ్ తర్వాత కాంగ్రెసలో చేరాడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

**4 నెలలుగా అవమానాలు ఎదుర్కొంటున్నా: జీవన్ రెడ్డి**

కాంగ్రెస్ నాయకుడి హత్య విషయాన్ని తెలుసుకున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో



ఫోన్లో మాట్లాడారు. ఈ సమయంలో జీవన్ రెడ్డి పీసీసీ చీఫ్‌తో అసహనంగా మాట్లాడారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితానికి కాంగ్రెస్ మంచి బహుమతి ఇచ్చిందని వ్యాఖ్యానించారు. పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని, ఇంతకాలం మానసికంగా అవమానాలకు గురైనా భరించానని, ఇప్పుడు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆయనతో పేర్కొన్నారు. దయచేసి నన్ను క్షమించండి అన్నా అంటూ ఫోన్‌కాల్ కట్ చేశారు. అంతకుముందు విప్ లక్ష్మణ్ కుమార్‌తో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. 'మీ పార్టీకి.. మీకు ఓ దండం.. మీ పార్టీలో నేను ఇక ఉండను.. ఇక నైనా బతక నివ్వండి' అంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విలేకరులతో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సంతోషపడాలా, అను చరుడు హత్యకు గురైనందుకు బాధపడాలా అర్థంకావడం లేదన్నారు. నియోజకవర్గంలో కొందరు నేతలు కాంగ్రెస్ ముసుగులో దాడులకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ అరాచకాలు సృష్టిస్తోందని ఆరోపించారు. నాలుగు నెలలుగా నియోజకవర్గంలో రాజకీయంగా అవ మానాలు ఎదుర్కొంటున్నానని, కానీ ప్రస్తుతం భౌతికదాడులకు దిగడంతో కాంగ్రెసలోనే కాదు.. రాజకీయ జీవితంలోనూ కొనసాగడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కాగా, హైదరాబాద్ పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. గంగారెడ్డి హత్యను తీవ్రంగా ఖండించారు.



నిందితుడు సంతోష్

# మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**ఎస్సీ వర్గీకరణ జరిగే వరకూ ఉద్యోగ నియమాలు నిలిపి వేయాలి**

**25 తేదీ నుండి ఊరూరా మాదిగల దండోరా సభలు**

**30న నగరంలో మాదిగల మహాసభ**

**మలక్ పేట నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఆ దిశగా ప్రతిఒక్కరూ పోరాటాలను సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ మలక్ పేట్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మలక్ పేట్ లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోవింద్ నరేష్ మాదిగ హాజరై మాట్లాడారు. మాదిగ కులస్తులకు అన్ని రంగాల్లో సమన్యాయం జరిగేలా 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. మాదిగ కులస్తులు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మాఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటాన్ని చూసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీనిచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చునని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటన చేసి విస్మరించారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకూ ఉద్యోగాల నియమకాలను నిలిపివేయాలని ఒకవైపు ఎమ్మార్పీఎస్, మరోవైపు విద్యార్థి లోకం వేడుకుంటున్నా అవేమీ పట్టించుకోకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగ నియమకాలను త్వరతగతిన పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందే వరకు ఉద్యోగ నియమాకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియమాకాలు చేపడితే మాదిగ కులస్తులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 25వ తేదీ నుండి తెలంగాణలోని అన్ని జిల్లాల్లో దండోరా సభలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన హైదరాబాద్ నగరంలో లక్షలాదిమంది మాదిగ కులస్తులతో మాదిగల మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న ఎమ్మార్పీఎస్ సభలు, దండోరా సభలకు లక్షలాదిమంది మాదిగ కులస్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. అంతకుముందు ఎమ్మార్పీఎస్ మలక్ పేట్ నియోజకవర్గ సభ్యులు గోవిందు నరేష్ మాదిగను, ఇతర ప్రముఖులను శాలువలు, పూలమాలలకు ఘనంగా సత్కరించారు.

**ఎమ్మార్పీఎస్ కమిటీల నియామకం**

ఎమ్మార్పీఎస్ మలక్ పేట్ నియోజకవర్గ అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. అడ్ హక్ కమిటీ కో-ఆర్డినేటర్ బెల్లం దుర్గప్రసాద్, కన్వీనర్ శెగ రవికుమార్, సభ్యులుగా బెల్లం సిద్ధార్థ కుమార్, బెల్లం ఫణింద్ర స్వామి, ఇల్లందుల నీరజ్, అన్నరాసం సనందన్, సలహాదారులుగా వెంకటేష్, బాబురావులను నియమించారు. ఈ కమిటీ ఈనెల 30వ తేదీన నగరంలో జరిగే మాదిగల మహాసభ వరకు తాత్కాలికంగా కొనసాగిందని రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ తెలిపారు. మహాసభ అనంతరం మలక్ పేట నియోజకవర్గానికి పూర్తి స్థాయి కమిటీని నియమిస్తామని పేర్కొన్నారు.

**ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి: బెల్లం దుర్గప్రసాద్**

ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు తీరని అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ మలక్ పేట నియోజకవర్గ అడ్ హక్ కమిటీ కో-ఆర్డినేటర్ బెల్లం దుర్గప్రసాద్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసేంతవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన హైదరాబాద్ నగరంలో చేపట్టనున్న మాదిగల మహాసభకు లక్షలాదిమంది మాదిగ కులస్తులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ.నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మలక్ పేట్ నియోజకవర్గ ఇంఛార్జి ఏర్పుల విష్ణు మాదిగ, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పుమల్లి కెరజున్, ఎంఎస్ఎఫ్ నాయకులు దవ్వ ఆదిత్య మాదిగ, అధిక సంఖ్యలో కులస్తులు పాల్గొన్నారు.




## ఫోటో వీడియో గ్రాఫర్లు ఆర్థికంగా ఎదగాలి

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 22 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఫోటో వీడియో గ్రాఫర్ల సంగం రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్కే హుస్సేన్, కార్యదర్శి రవి ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్లకు తోడ్పాటు అందిస్తామని, ఫోటోగ్రాఫర్ కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ద్వారా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో వీడియో గ్రాఫర్ల వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి, వివిధ జిల్లాల, మండలాల, అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ లీడర్ తలారి అనిల్ పుట్టినరోజు సంబరాలు



జూబ్లీహిల్స్ అక్టోబర్ 22 (వాయిస్ టుడే) : బోరబండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోరబండ ఏరియా సభ కమిటీ మెంబర్ తలారి అనిల్ పుట్టినరోజు సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.స్వరాజ్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ అబ్దుల్ రజి భరత్ నగర్ యూసుఫ్ పాల్గొన్నారు

## చెరువుల సుందరీకరణతో పాటు వాటిని సంరక్షించుకోవాలి

**జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



శేరిలింగంపల్లిబీ అక్టోబర్ 22(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నగర్ కాలనీ లోని నాయనమ్మ కుంట చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఇరిగేషన్ అధికారులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని నాయనమ్మ కుంటచెరువు అభివృద్ధి లో భాగంగా చెరువును ఇరిగేషన్ అధికారిని పావనితో కలసి పర్యటించి పరిశీలించడం జరిగినది అని,చెరువు సుందరికరణ, సంరక్షణ,చెరువు ను అభివృద్ధి చేయడం జరుగుతుంది అని, అదేవిధంగా చెరువు సుందరికరణలో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులువాటిని సౌరసించుకోవాలి చేపడుతామని, చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారిని పావని మరియు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో నాగపూర్ నమూనా

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లిబీ అక్టోబర్ 22(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ పై ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో మర్యాద పూర్వకంగా కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని గాంధీ కోరారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం, ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని గతంలో శాసన సభ సమావేశాలలో ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌలిక సదుపాయాలు అదే స్థాయిలో ఉండాలనే లక్ష్యంతో ప్రజారవాణాను విస్తృత పరచాలనే ఉద్దేశ్యంతో, నగరం ఎంత పెరిగినా ఎన్ని పరిశ్రమలు వచ్చినా లక్షలాది మంది ప్రజలు వచ్చినా తట్టుకునేలా విశ్వనగరంగా ఎదగడానికి, అన్నిహంగులతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు మెట్రోను నగరం నలువైపులా విస్తరించాలన్నారు. ప్రజా సౌకర్యార్థం మియాపూర్ చౌరస్తా నుండి ఇస్నాపూర్ వరకు నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఈ రోడ్డు మీద మియాపూర్ చౌరస్తా, ఆల్విన్ చౌరస్తాల మీదుగా నిత్యం రోజు వారిగా లక్ష కు పైగా వాహనాలు ప్రయనిస్తున్నాయి అని, ఈ టాఫిక్ ఇక్కట్లు తప్పడానికి రెండు చౌరస్తాల మీదుగా ఇస్నాపూర్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని, ఈ విధానం ద్వారా నిర్మాణం సాఫీగా సాగునని, స్థలం సేకరణ, భవనాల తొలగిపు వంటి ఇతర అంశాలు అవసరం ఉండదు అని తక్కువ ఖర్చుతో త్వరితగతిన నిర్మాణం జరుగునని, ఫ్లై ఓవర్ నిర్మాణము సులభతరం అవుతుంది అని, వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గాంధీ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు లింక్ రోడ్లు వంటి అభివృద్ధి చేయడమంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాలా గర్వంగా ఉందన్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలు, కొత్త రోడ్లు వేశామన్నారు. ఈ మేరకు చైర్మన్ గాంధీ మంత్రి దుద్దిళ్ల బాబుకు తెలిపారు.



## చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సూర్య ధనంజయ్

అంబర్ పేట:- అక్టోబర్ 22బీ( వాయిస్ టూ డే) వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్స్ లర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ హరి చరణ్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య నేతృత్వంలో నల్లారి రాజేందర్, ప్రవీణ్ కుమార్, కందుల శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, ఆర్. రామ్ రెడ్డి, పి. గణేష్, ప్రవీణ్ కుమార్ వైస్ ఛాన్సలర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక కవిగా ఆమె ఎన్నో పుస్తకాలు రాశారని తెలిపారు.




## తెలంగాణలో టైగర్ ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (IKF) సీజన్ 4 ట్రయల్స్

టైగర్ ఇండియా ఖేలో ఫుట్‌బాల్ సీజన్ 4 ట్రయల్స్ మెదక్, హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, మెహబూబ్‌నగర్‌లో జరగనున్నాయి. ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (IKF), టైగర్ క్యాపిటల్, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ మరియు సౌత్ క్లాన్ ఫుట్‌బాల్ క్లబ్‌తో జతకట్టి టైగర్ IKF సీజన్ 4 ట్రయల్స్ హైదరాబాద్ లెగ్‌ని గోల్కొండ కోట వెనుక ఉన్న ఆర్టిలరీ సెంటర్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 26-27 అక్టోబర్ 2024న. నిర్వహిస్తున్నారు.




## ఇబ్రహీంపట్నంలో భారీ వర్షం

**అకాల వర్షాలతో రైతులకు నష్టం.. ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 22 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో మంగళవారం భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షానికి ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ ఈ అకాల వర్షానికి పంటలు నష్టపోవడం జరుగుతుందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కోతకు వచ్చే సమయంలో ఇలాంటి అకాల వర్షాలు రావడం వల్ల రైతులకు భారీ నష్టం జరుగుతుందని వాపోతున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకెళ్దాం

**కార్యకర్తల సమన్వయ సమావేశంలో దిశానిర్దేశం**

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, అక్టోబర్ 22(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన రాష్ట్ర ప్రజలు మరచిపోలేని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గత 10 ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని, వేలకోట్లాది రూపాయలతో కూకట్ పల్లి నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళదా మని దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో మళ్ళీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగెత్తిపోయారని తెలిపారు. ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 23 అక్టోబరు 2024

# పండుగలకు 804 ప్రత్యేక రైళ్ల ను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే



సికింద్రాబాద్, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల ప్రయాణ అవసరాలను తీర్చడానికి, పండుగల సీజన్లో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. ఈ దిశలో భాగంగా దసరా పండుగను దృష్టిలో ఉంచుకుని జోన్ లో అక్టోబరు నెలలో ప్రత్యేక రైలు సర్వీసులను నడిపింది. దీపావళి, ఛత్ పూజ కాలంలో ప్రయాణీకుల ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, అదనపు రద్దీని తీర్చడానికి అదనంగా ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. గత పండుగ సీజన్‌లో జోన్‌లో 626 ప్రత్యేక రైళ్లను నడిపారు. జోన్ ప్రస్తుత సంవత్సరంలో వివిధ గమ్యస్థానాల మధ్య 804 ప్రత్యేక రైలు సేవలను నిర్వహించాలని ప్రణాళిక వేసింది.ఇది చివరి సంవత్సరం కంటే 28% అదనం. పండుగల సీజన్ దృష్ట్యా పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, జార?ండ్, బీహార్ మొదలైన తూర్పు రాష్ట్రాలకు మరియు ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ మొదలైన ఉత్తర రాష్ట్రాలకు అధిక డిమాండ్ ఉంటుంది. తదనుగుణంగా ప్రజల డిమాండ్లను తీర్చడానికి ప్రత్యేక రైలు సర్వీసులు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ప్రధాన స్టేషన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ మొదలైన స్టేషన్ ల నుండి షాలిమార్, రక్సాల్ , జైపూర్, లాల్ఘర్ , హిసార్ , గోరఖ్పూర్, షిర్డీ, దానాపూర్, నిజాముద్దీన్, కటక్, అగర్తల , సంత్రాగచ్చి వంటి ఇతర రాష్ట్రాల్లోని స్టేషన్ల వైపు కూడా ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. మధురై, ఈరోడ్, నాగర్ కోయిల్, కొల్లాం, బెంగళూరు, పన్వేల్, దాదర్ మొదలైన ఇతర డిమాండ్ గల గమ్యస్థానాలకు ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి.

భారతీయ రైల్వే దీపావళి, ఛత్ పూజల సమయంలో ప్రయాణీకుల కోసం సాఫీగా ప్రయాణించడానికి రైల్వే నెట్‌వర్క్‌లో నవంబర్ 30 వరకు దాదాపు 6556 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసింది. ప్రతి సంవత్సరం రైలు ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా పండుగ సీజన్లలో ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతుంది మరియు ఈ సంవత్సరం పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్య గణనీయంగాపెంచబడినాయి. ఈ ప్రత్యేక రైళ్లు అన్ని వర్గాల ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి రిజర్వ్ కోచ్ లు అన్రిజర్వ్ కోచ్లతో నడపడం జరుగుతుంది. అన్ రిజర్వ్ కోచ్ల ద్వారా ప్రయాణించా లనుకునే ప్రయాణీకుల కోసం జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా తమ టిక్కెట్లను యూ.టి.ఎస్. మొబైల్ యాప్ ద్వారా కొనుగోలు చేసుకొనే అవకాశం ఏర్పాటు చేయబడినది దక్షిణ మధ్య రైల్వే సూచించింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జోన్ ప్రజల డిమాండ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు, ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మకంగా ప్రత్యేక రైళ్ల ను నడపడానికి ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. జోన్ అందించిన అదనపు ప్రయాణ సౌకర్యాన్ని రైలు వినియోగదారులు ఉపయోగించుకోవాలని వారి ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మ్యారేజ్ బ్యూరోలను ప్రభుత్వం గుర్తించాలి: బుర్ర శ్రీనివాస్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): సంబంధాలను సెట్ చేసి వైవాహిక జీవితంలోకి దంపతులుగా వెళ్లేందుకు మ్యారేజ్ బ్యూరోలు ఎనలేని కృషి చేస్తున్నారని అఖిల భారత గౌడ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంఘం జాతీయ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అలాంటి మ్యారేజ్ బ్యూరోలను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిలభారత గౌడ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర నూతన కమిటీలను సభ్యులు ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆయిలి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు దాసరి వీరాస్వామి గౌడ్, రాష్ట్ర అధ్యక్షులుగా సంద గళ్ళ మధుసూదన్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌసల్య, కోశాధికారి చంద్రకళ గౌడ్, వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం జాతీయ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ మ్యారేజ్ బ్యూరోలకు అనుకోని ప్రమాదం జరిగినప్పుడు పది లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం అందించాలని కోరారు. అలానే హైదరాబాద్ నగరంలో మ్యారేజ్ బ్యూరోలు ఒక్క దగ్గరకు చేరి చర్చించుకునేందుకు వీలుగా 200 గజాలతో భవనాన్ని నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం అతి తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పించాలని కోరారు. సంఘం తరపున కూడా మ్యారేజ్ సభ్యులు పరిచయాలు మెరుగు పరచుకోవడానికి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఓయూ వీసి ప్రో.కుమార్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏబీవీపీ నాయకులు

సికింద్రాబాద్, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవలే ఉస్మానియా యూనివర్సిటీ విసీగా నియమితులైన ప్రొఫెసర్ కుమార్ ని మంగళవారం రోజు ఏబీవీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు విసీ తో మాట్లాడుతూ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని కోరారు. భూముల పరిరక్షణ , పీహెచ్డీ , హాస్టల్ వసతులు తదితర అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.







# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు

## టీఎస్ యు డబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజేలో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు

శేరిలింగంపల్లి బీ అక్టోబర్ 22(వాయిస్ టుడే): తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యుజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజే దని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళు తున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

### టీయూడబ్ల్యూజేలో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు

ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్, రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి, సత్యం, ఆనంద్ గౌడ్, షర్ఫుద్దీన్, శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్,వెంకట్,కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్‌కు 50,000 చెక్కు అందజేత

శేరిలింగంపల్లి (వాయిస్ టుడే ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే ) శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్ అధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం పి జె ఆర్ స్టేడియంలో మంగళవారం నాడు జరిగింది ఇందులో జర్నలిస్టుల సమస్యలపై అడిగిన ప్రశ్నలకు వివరించారు ఇందులో ముఖ్యంగా సీనియర్ రిపోర్టర్ పంద్ర ప్రగడ లక్ష్మణ్ రావు కు సంబంధించి ఆయన అనారోగ్య సమస్య తో బాధపడుతున్నాడని తెలిసి తక్షణం 50,000, రూపాయలు చెక్కు అందించారు రిపోర్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించి పరిష్కారం చూపేది టి యు డబ్ల్యూ జే యూనియన్ మాత్రమే అని అన్నారు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యు రమేష్ సాగర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యు శేఖర్ సాగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు





# మహనీయుల పోరాట స్ఫూర్తిపై అధ్యయనం జరగాలి

## పూలే- అంబేడ్కర్ భవనం వద్ద కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

## ఓయూ వీసి ప్రొఫెసర్ కుమార్ ములుగరం



సికింద్రాబాద్, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): మహనీయుల పోరాట స్ఫూర్తి పై విస్తృతంగా పరిశోధనలు, అధ్యయనం జరగాలని ఉస్మానియా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం అన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ లోని పూలే- అంబేద్కర్ సెంటర్ ఫర్ ఇంక్లూజ్ అండ్ ఎంపవర్మెంట్ స్టడీస్ సెమినార్ హాల్లో ఎస్సీ, ఎస్టీ, సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు ఆధ్వర్యంలో కొమరం భీమ్ 123 వ జయంతి వేడుకల కు ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ ములుగరం కొమరం భీమ్, అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో మహనీయుల పోరాట స్ఫూర్తి పై విస్తృతంగా అధ్యయనం చెయ్యాలని ఆదివాసి విద్యార్థుల్లోకానికి పిలుపునిచ్చారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. ఆ మహనీయుని పోరాటాల జ్ఞాపకార్థం రాబోయే కొమరం భీమ్ జయంతి నాటికి పూలే- అంబేద్కర్ భవనం వద్ద కొమరం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ్మా బొజ్జు పటేల్ కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ... కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తితో అనేక ఉద్యమాలు నిర్వహించి ఖానాపూర్ ప్రజల పక్షాన నిస్వార్థ సేవకునిగా పనిచేసినందుకే నేడు ఎమ్మెల్యేగా మీ ముందు మాట్లాడుతున్నానని అన్నారు. 12 గ్రామాలను ఏకం చేసి గిరిల్ల సాయిధ పోరాటాలు చేసి జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసి హక్కులు, చట్టాలను మనకు అందించిన మహనీయుడు కొమరం భీమ్ అని అన్నారు. అనేకమంది ఆదివాసుల త్యాగాల ఫలితంగా వచ్చిన హక్కులు చట్టాలను పక్కదారి పట్టించడం పకడ్బందీగా అమలు చేయకపోవడం సూచనీయమని అన్నారు. 1/70, పిసా గ్రామసభ, ఎల్ టి ఆర్ చట్టాలను సక్రమంగా అమలు చేసి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందనిగుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేసేందుకు సుముఖంగా ఉన్నారని అన్నారు. గత పాలనలో ఆదివాసులకు జరిగిన అన్యాయాలను నేటి ప్రజాపాలనలో ఆదివాసి ప్రజలకు అండగా ఉండేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీ విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్టార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డి రెడ్యా నాయక్, యు జి సి డిన్ ప్రొఫెసర్ జి మల్లేశం, బీసీ సెల్ డైరెక్టర్ చాలామల వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సయ్యద అజీమ్ ఉన్నిసా, ఆదివాసీ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ రేగా రాజేందర్, ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, వివిధ విభాగాల ప్రిన్సిపాల్ లు, ఆదివాసి పరిశోధక విద్యార్థులు సాగబోయిన పాపారావు, అరేం అరుణ్ కుమార్, కల్తీ వెంకన్న, ఐ పతి రావు, ఆదివాసి పీజీ విద్యార్థులు మడవి అజయ్, ఈసం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్

## మాజీ ఛీఫ్ విప్ దాస్యం

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొమురం భీమ్ కు సముచిత స్థానం

## నాయిని నర్సింహా రెడ్డికి ఘననివాళి



హనుమకొండ, అక్టోబర్ 22 (వాయిస్ టుడే): జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు, ఆదివాసీ పోరుబిడ్డ కొమురం భీమ్ అని మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్ కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని దాస్యం వినయ్ భాస్కర్ తెలియజేశారు.

### కార్మిక నాయకునికి ఘననివాళి..

నాయిని నర్సింహా రెడ్డి కార్మిక పక్షపాతి అని వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం నాయిని నర్సింహారెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఆయన ఎంతో కీలక భూమిక పోషించారని, టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా ఆయన పార్టీకి ఎంతో సేవ చేశారని వినయ్ భాస్కర్ గుర్తుచేశారు. కార్మిక శాఖ మంత్రిగా, హోం శాఖ మంత్రిగా తెలంగాణకు ఎనలేని సేవలు చేశారని.. కార్మికుల కోసం అనేక చట్టాలను అమలు చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారని వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, జానకి రాములు, యాకుబ్, కోటేశ్వర్ రావు, విజయ్, రఘు, రామ్మూర్తి, శ్రీధర్ రావు, గౌస్, ప్రశాంత్, శ్రీకాంత్, రాకేష్, స్నేహిత్, శ్రీనివాస్, దేవమ్మ, రాజేష్, మహమూద్, రజనీ కుమార్, వెంకన్న, కనకరాజు, చిన్న, మహేష్, వీరు, ఖలీల్, రాజు పాల్గొన్నారు.



## జీవో నెం. 29కి వ్యతిరేకంగా బిసి పొలిటికల్ జాక్ ఆందోళన

### అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

### పాల్గొన్న బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 22 (వాయిస్ టుడే): జీవో నెం. 29 ను రాష్ట్ర ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా తీసుకువచ్చిందని బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ పొలిటికల్ జాక్ ఆధ్వర్యంలో జీవో నెం. 29 కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర అభ్యర్థులకు వ్యతిరేకంగా ప్రభుత్వం బ్యాక్ డోర్ తో తలుపులు తెరిచిందని సుందర్ రాజ్ యాదవ్ మండిపడ్డారు. ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు జీవో 29 తో మరణ శాసనం లికిస్తోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి వరంగల్ ఎలా కేంద్రమైందో అదే తరహాలో వరంగల్ నుండే మరో బీసీ ఉద్యమం ఉద్భవిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే ఉంటే వేలాదిమంది బీసీలు ప్రభుత్వంపై దండెత్తాల్సిన అవసరం వస్తుంది తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ తో సహా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అభ్యర్థుల నియామకాల్లో ప్రభుత్వం సింహభాగం కేటాయించాలని బీసీ పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, డాక్టర్ ఖాళీ ప్రసాద్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నేతృత్వంలో బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరైన ఆందోళనచేశారు.

## శిశుగృహను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 22 (వాయిస్ టుడే): మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ ప్రత్యేక దత్తత విభాగం శిశు గృహను మంగళవారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా వసతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణ విభాగం, శిశుగృహ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాగా శిశు గృహలో ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వదిలివేయబడిన పిల్లలకు, సరెండర్ చేసిన పిల్లలకు, రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలకు ఆయా జిల్లాల బాలల సంక్షేమ సమితి వారి ఆదేశాలమేరకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి తెలియచేసారు. ప్రస్తుతం 11 మంది పిల్లలు ఆశ్రయం పొందుతున్నారని, ఒకరికి దత్తత ప్రక్రియకు ఎంపిక కాబడగా మరో ఇద్దరు టైం లైన్ లో ఉన్నారని, మిగతా వారు రక్షణ సంరక్షణ అవసరం ఉన్న పిల్లలని తెలియచేశారు. ప్రస్తుతం ఒకే శిశు గృహలో రెండు యూనిట్లు కొనసాగుతున్నాయని దీనివల్ల నిబంధనల ప్రకారం కెపాసిటీ సరిపోదని తెలియచేయగా హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలను కలిపి హనుమకొండ సెంటర్ పాయింట్ గా ఒక యూనిట్, మహబూబాబాద్ ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఒక యూనిట్ గా కలిపి మహబూబాబాద్ జిల్లాను సెంటర్ పాయింట్ గా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అలాగే వెకెన్సీలో ఉన్న ఆయా పోస్టుల గురించి రాష్ట్ర సంచాలకులకు తెలియచేసి నియామక ఏర్పాట్లకోసం చర్యలు తీసుకోవాలని మరియు జిల్లాల్లో లోని GMH మదర్ మిల్క్ బ్యాంక్ నుండి శిశు గృహ పిల్లలకు పాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.లలితా దేవి, జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సభ్యులు డాక్టర్ పరికీ సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఇనిస్టిట్యూషన్స్ ప్రొటెక్షన్ అధికారి ఎం.మౌనిక, శిశు గృహ మేనేజర్ దూడం నగేష్, సోషల్ వర్కర్ సంగి చైతన్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గీతకార్మికులకు రక్షక కవచం కాటమయ్య రక్ష కిట్స్

### కల్లు గీతకార్మికులకు కాటమయ్య రక్ష కిట్స్ పంపిణీ

### గడిచిన పదేళ్ళలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఉమ్మడి వరంగల్ జిల్లా, అక్టోబర్ 22 (వాయిస్ టుడే): గీతకార్మికులు (గౌడ కార్మికులు) ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గీతకార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చెట్టుపై నుంచి జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందిస్తున్నామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఈ వృత్తిలో ఎక్కువ మంది కొనసాగే విధంగా గౌడన్నలకు గ్రామాలవారిగా ట్రైనింగ్ ఇచ్చి సేఫ్టీ కిట్స్ అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు.

ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్రం బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్లు అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడటం లేదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన పదేళ్ళలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయం అంటే తప్పుడు నిర్వచనం వచ్చే విధంగా గతంలో ఉన్న పెద్దలు వ్యవహరించారని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాజకీయం అంటే అభివృద్ధి, సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారమనే కొత్త నిర్వచనంతో ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరి సహకారం ఉండాలని పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ధిదారులకు 15లక్షల 44 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, వ్యవసాయ కమిటీ అధ్యక్షురాలు లావణ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 22: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలో గల చిన్న ముప్పారం ఉన్నత పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్త చేయడం జరిగింది. ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమంలో భాగంగా ఈరోజు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏలను అదేవిధంగా పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాస్ నగేష్, తారీక్ ఖాన్ శ్రీనివాస్ రాందాన్,తపన్ మొదలగు వారు పాల్గొన్నారు.



## మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తొర్రూరు , అక్టోబర్ 22 వాయిస్ టుడే : మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్. సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ సంయుక్తంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరినారు, మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సేవలు గత 25 నుంచి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బ్రతుకులు మారడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల నందు నీ పర్మనెంట్ చేసి అర్హులైన వారందరిని ప్రమోషన్లు ఇచ్చే విధంగా మున్సిపల్ కార్మికులు చనిపోతే దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయలు నిర్ణయించాలని చనిపోయిన వ్యక్తి ప్లేసులో వాళ్ల భార్యకు గాని కొడుకులకు గాని కూతుర్లకు గాని అదే ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ చేయాలన్నారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, అలాగే జీవో నెంబర్ 60, 63లో సూచించిన విధంగా మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కేటగిరీలవారిగా వేతనాలు అమలు చేయించాలని కమిషనర్లకు ఆదేశించాలని తెలిపినారు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న సిడిఎంఏ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఆఫీస్ కు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సాంబయ్య, యాకన్న, వెంకట్రాం నరసయ్య,సోమన్న,శంకర్, వెంకన్న,రాజశేఖర్, శ్యామ్ బిక్షపతి, నరసమ్మ, చంద్రమ్మ, సుగుణమ్మ,రాములమ్మ, నాగలక్ష్మి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి

తొర్రూరు, అక్టోబర్ 22 వాయిస్ టుడే : రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రార్ధన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదులో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఆర్ టియు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టిఎస్ తొర్రూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం,నాయకులు శంకర్ నాయక్, రవీందర్, రంజాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా దంపతులను ను కలిసిన జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 22: రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దంపతులను మంగళవారం నాడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొండ దంపతులకు అయోధ్య రామ మందిర ప్రతిమను బహుకరించి, మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ రావు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వరంగల్ తూర్పు శివనగర్ లోని ముంపు ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కోర్ట్ లోని జి పి, ఏ జి పి, ఏ పి పి తదితర పోస్టులను పార్టీ లీగల్ సెల్ కు సంబందించిన న్యాయవాదులకు అవకాశం కలిపించి బర్తి చేయాలనీ, లీగల్ సెల్ బలోపేతనికి కృషి చేసే న్యాయవాదులను నియమించాలని మంత్రి సురేఖ ను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన హామీ ఇచ్చారని శ్రీనివాస్ తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 23 అక్టోబరు 2024



## ప్రత్యామ్నాయ పంటలకు రైతులు ముందుకు రావాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం

దంతాలపల్లి అక్టోబర్22(వాయిస్ టుడే): దంతాలపల్లి మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ ఎఫ్ ఎస్ ఎం ) ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎం ఎఫ్ ఎస్ ఎం కన్సల్టెంట్ సారంగం పొద్దుతిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా పథకం కింద ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా పొద్దుతిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని నూనె గింజల సాగులో భాగంగా ఈ పంట అనేది అధిక మొత్తంలో రైతు దిగుబడి పెంచడానికి దోహదపడుతుందని రైతులు ముందుకు రావాలని కోరారు. అదేవిధంగా వేరుశనగ పంటను క్షేత్రస్థాయిలో పరిశలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటలో జిప్సం అప్లికేషన్ ద్వారా అధిక మోతాదులో దిగుబడి సాధించడం జరిగుతుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ పి వాహిని,టెక్నికల్ అసిస్టెంట్ రవి,వ్యవసాయ విస్తరణ అధికారులు దీక్షిత్ కుమార్,ఉదయ్ కిరణ్,శిరీష మరియు దంతాలపల్లి, బొడ్లాడ,కుమ్మరి కుంట్ల, దాట్ల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## లీగల్ సెల్ అడ్వైజర్గా వద్దిరాజు స్వర్ణలతకు నియామక పత్రం ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

### సామాజిక సేవ కోసం నిరంతరం శ్రమిస్తాను హై కోర్ట్ అడ్వకేటు వద్దిరాజు స్వర్ణలత

వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 22: మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, వద్దిరాజు రవిచంద్ర బంధువుల్లో ఒక్కరు హై కోర్ట్ అడ్వకేటు లీగల్ సెల్ అడ్వైజర్గా నేషనల్ హ్యూమన్ రైట్స్ లోకి ఈరోజు వారికి నియామక పత్రం అందజేసిన అ ఆర్గనైజషన్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న స్త్రీలపై హత్యలు, అరాచ్ మేట్స్, సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య కరమైన వార్తలు, ఎడ్యుకేషన్ పరంగా, ఫ్యామిలీ పరంగా, అనేక సమస్యలపై వారు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు అంతేకాకుండా వారు ఉమెన్ వారియర్స్ ప్రెసిడెంట్ గా, అంబేద్కర్ సేన రాష్ట్ర కోకన్వీనర్ గా బహుజనులకు వారికి సేవలందించడం విశేషమని అన్నారు,కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాసు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కందికొండ గిరిజారని, తెలంగాణ స్టేట్ ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, రాష్ట్ర కమిటీ మెంబర్ దేశ గాని అశోక్ గౌడ్ తుంగతుర్తి నియోజకవర్గ కమిటీ సభ్యులు కొమ్ము జయరాజు, సలీం,భరత్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు,



## లోక కల్యాణర్ధనమై ఘనంగా సహస్ర చండీయాగం

అక్టోబర్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 22 :గ్రేటర్ వరంగల్ 29డివిజన్ రామన్నపేట పోతనగర్ మణిద్వీప గార్డెన్ లో సహస్ర చండీయాగ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. అడిగ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ పర్యవేక్షణలో ఈ నెల 21 నుంచి 25 వరకు ఐదు రోజులపాటు సహస్ర చండీయాగం ను లోక కళ్యాణార్థనమై నిర్వహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సుమారు 70 మంది కర్ణాటక నుంచి వచ్చిన ఋత్వికుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఈ యాగం నిర్వహించడం జరుగుతుంది. ఈ యజ్ఞంలో సుమారు 500 మంది మహిళలు పాల్గొని లలిత సహస్ర పారాయణం, చండి హోమం కార్యక్రమం లో పాల్గొన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో చింతాకుల సునీల్, కార్పొరేటర్ అనిల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పేటలో ఆడుకుంటున్న బాలుడినీ కరిచిన కుక్క



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22: ఎల్లారెడ్డి పేటలో గల బిసి కాలనీలో నివాసముంటున్న బోడ శ్రీనివాస్ కుమారుడు. బోడ హార్దిక్ (4) సంవత్సరాల బాలుడు ఆరు బయట ఆడుతుండగా కుక్క ఒక్క సారిగా వచ్చి మీద పడి కరిచిందని బాలుడి తండ్రి శ్రీనివాస్ తెలిపారు. వెంటనే చికిత్స కోసం స్థానికంగా ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వెళ్లి వైద్యం చేయించారు. వీది కుక్కలను గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించి అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 22: భద్రతా ప్రమాణాలను పాటిసూత బాణసంచా విక్రయదారులకు సూచించారు. దీపావళీ పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసం చా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా త ప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని ను ండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్ప ని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశ లమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసే వా రిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని. అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టా స్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు స మాచారం ఇవ్వండని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుండామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశం లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, జిల్లా అగ్నిమాపక అధికారులు శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## నరకాసుర వధ కార్యక్రమంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడండి

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 22: ఈనెల 30న నరకాసుర చతుర్దశి సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద నిర్వహించే నరకాసుర వద కార్యక్రమ ఉత్సవములలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ క్రేడ్ లను ఏర్పాటు చేయాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ను నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నరకాసుర వద ఉత్సవాలకు దాదాపు 20వేల మంది ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేయించాలని అధ్యక్షులు మరుపల్ల రవి ఏసిపి నందిరాం నాయక్ ని కోరినారు. ఏసీపి నందిరాం నాయక్ మాట్లాడుతూ ఉత్సవాల్లో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సహాయ కార్యదర్శి అవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్ దూడే కొమురెల్లి, అన్న కుమార స్వామి, మరుపల్ల శివ,కొమ్ము రాజు, మంద పవన్, లు వున్నారు.

## సత్యం గౌడ్ కవిత సంకల్నాని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



హుజురాబాద్ అక్టోబర్ 22 (వాయిస్ టుడే): పట్టణానికి చెందిన ప్రజాకవి రచయిత సామాజికవేత్త మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు,, తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన కవితా సంకలనం.. పోలీసు అమరవీరులు పోషించిన పాత్ర, తరతరాలకు తరగని చరిత్ర... అనే కవిత సంకనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ఇందుకు ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. పోలీసులు సమాజానికి రక్షణ కవచం లాంటివారని అందుకే ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహించి, ప్రజలతో మమేకమయి, ప్రజల రక్షణ కొరకు అహర్నిశలు శ్రమిస్తు, శాంతి భద్రతలు కాపాడుతున్న పోలీసుల పాత్ర సమాజంలో అతి కీలకమైంది అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నిజాయితీగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భవాన్ని లవర్చుకొని సమాజసేవలో భాగస్వాములై, నవభారత నిర్మాణానికి పునాదిగా నిలవాలని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ విలువైన పౌరులుగా ఎదిగినప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందన్నారు . ప్రతి ఒక్కరూ అంటరాని స్వార్థాన్ని వదులుకున్నప్పుడే మహాత్ములు, మహనీయులు ఔతారు అన్నారు. అనంతరం ఆవిష్కరించిన పోలీస్ అమరవీరుల కవిత సారాన్ని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి సత్యం గౌడ్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వోడ్నల రాములు, మార్క్ అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ జిల్లా బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ఇంచార్జ్గా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



కరీంనగర్ అక్టోబర్ 22(వాయిస్ టుడే)మార్చి 2025 లో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కరీంనగర్ జిల్లా బిజెపి పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇంచార్జ్ నరెడ్ల ప్రవీణ్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన చేశారు. హుజురాబాద్ మండలం చిన్న పాపయ్య పల్లి గ్రామానికి చెందిన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పది సంవత్సరాలు ఏబీవీపీ ఫుల్ టైమర్ జాతీయ కార్యవర్గ సభ్యుడి తదనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచిర్యాల అసెంబ్లీ ప్రభారీగా,పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ అసెంబ్లీ ప్రభారీగా పని చేశారు. ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల ఎన్రోల్మెంట్ ఇన్చార్జిగా తనకు అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కి,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి,బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ల్లో పట్టభద్రుల ఎన్రోల్మెంట్ కోసం పూర్తి సమయం కేటాయించి పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## లీవ్ మాన్యువల్ మార్చాలి

### పని భారం తగ్గించాలి

### మామునూరు ఫోర్త్ బెటాలియన్ పోలీసు కుటుంబ సభ్యుల రాస్తారోకో



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 22 : తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టి.జి.ఎస్.పి) లో లీవ్ (సెలవు) మాన్యువల్ మార్చాలని, పనిభారం తగ్గించాలని ఫోర్త్ బెటాలియన్ లో పనిచేస్తున్న పోలీస్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని రంగశాయిపేట గవిచర్ల క్రాస్ రోడ్ లో పోలీస్ కుటుంబాలకు చెందిన మహిళలు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా అమల్లోకి వచ్చే రికార్డు పద్ధతిని తీసివేయాలని, పని భారాన్ని తగ్గించాలన్నారు. కుటుంబ పరిస్థితులకు అనుగుణంగా ఐదు సంవత్సరాల ఫిక్స్ పోస్టింగ్ ఇవ్వాలని, ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు బెటాలియన్ వ్యవస్థలో కూడా సివిల్, ఏఆర్ పోలీసులకు ఉన్న విధానాన్ని అమలు పరచాలని కోరారు. కామన్ మెస్ ను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జంక్షన్ లో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సంఘటన స్థలానికి వచ్చిన వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్, మామునూరు ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్ వారితో మాట్లాడి వారి ఆందోళన విరమింప చేశారు. మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం, మామునూరు సిఐ రమేష్ ఇతర సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## వ్యవసాయ అధికారి కవిత ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల వ్యవసాయ శాఖ ఆదికారిగా పదవి భాధ్యతలు స్వీకరించిన కవిత ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొప్పాపూర్ వ్యవసాయ శాఖ మార్కెట్ కార్యాలయంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ బాయి, ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చా గౌడ్, ఎల్లారెడ్డిపేట ఎఇఓ శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై కళాకారుల కళా ప్రదర్శన

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 22: ఎల్లారెడ్డిపేట మండలం గుంటపల్లి చెరువు తండా గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. వాన కాలం లో వచ్చేడెంగ్యూ వ్యాది పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలసిన జాగ్రతలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి నీటి కుంటలు వుండకుండా మురికి కాలువ లు పూడికలు తీసుకునేలా చూడాలని మన పరిసరాలు మనం శుభ్రపరుచుకోవాలి. ఆరోగ్యం మహా భాగ్యం స్వచ్ఛత పాటించి మన సిరిసిల్ల జిల్లా దేశం లోనే ప్రథమ స్థానం వుండేలా ప్రజలందరూ సహకరించాలని ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకుపాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేశ్, గుగ్గిళ్ల పర్శరాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ఒకే దేశం, ఒకే ఎన్నిక

## మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించండి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: అక్టోబర్22( వాయిస్ టుడే ప్రతినిధి.) పార్లమెంట్,రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్నికలు ( జమిలి ఎన్నికలు ) జరగాలన్న రా%శీ% నాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్ లో "జమిలి ఎన్నికలను వ్యతిరేకించండి"అనికోరుతూ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వస్తలేని వాదనను బిజెపి చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవ నంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి ఉదయించేందుకు దారితీస్తుందన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సి వస్తే మిగతా కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక నిర్వహించబడుతుందని, రాజ్యాంగంలో, ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్నిప్రజలను ఎన్నుకునే హక్కు పొందపరిచిందనిఅన్నారు. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కోవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘన కు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2029 నుంచి ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికివిరుద్ధమన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదు అని చెప్తు వస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది అన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు యాక లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకన బోయినశేఖర్, చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



## లైన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ దోసపాటి గోపాల్

కోదాడ /నడిగూడెం: అక్టోబర్ 22(వాయిస్ టుడే పతినిది). లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సూర్యాపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట లైన్స్ క్లబ్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ కోరారు. మంగళవారం నడిగూడెం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దృష్టిలోపం ఉన్న వారికి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు .ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, ఏవో పటేల్ నరసింహారెడ్డి ,జి వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,రవీందర్ రెడ్డి టెక్నీషియన్ పవన్ కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావు అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 250 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించారు.



## పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: ఎస్పి అవినాష్

### రోడ్డు భద్రత గురించి పలు సూచనలు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22 : ముధోల్ నియోజకవర్గం లోని వానల్పాడు గ్రామంలో ఈరోజు ఉదయం 4 గంటల నుండి ఏడు గంటల మధ్య నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు బైంసా డివిజన్ ఎస్పి అవినాష్ అధ్యక్షతన బైంసా రూలర్ సీఐ నైలు ఆధ్వర్యంలో. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది. 72 ద్విచక్ర వాహనాలు రెండు ఫోర్ వీలర్ వాహనాలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ నైలు మాట్లాడుతూ అందరూ రోడ్డు భద్రత నియమాల్ని పాటిస్తూ వాహనాలు జాగ్రత్త నడపాలని గుర్తు తెలియని వ్యక్తులు గుర్తుతెలియని వాహనాల గురించి వెంటనే పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు ఈ మధ్యకాలంలో అత్యధికంగా సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్నాయని దానిపై అవగాహన తో ఉండాలని తెలిపారు సమాజం పట్ల ప్రజల బాధ్యత గురించి వివరించారు అలాగే 100 డయల్ మొదలగు సేవ కార్యక్రమాల గురించి గ్రామస్తులకు క్లుప్తంగా వివరించారు. హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూనే ప్రతి ఒక్క రూ హెల్మెట్ ని ధరించాలని అలాగే ఇరువైపులా చూసుకొని దాటాలని సూచించారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో కనిపిస్తే ఖచ్చితంగా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీసు బృందం పాల్గొన్నారు.

## కూనంనేని కృషితో రూ.16.70కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు

### ప్రజాసమస్యల శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు


### మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా: కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ : సుదీర్ఘకాలంగా గ్రామీణ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిస్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిర్విరామంగా చేస్తున్న కృషికి అనతికాలంలోనే ఫలితాలు లభిస్తున్నాయి. పట్టణంలోని పాతకొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. నన్యా తండా మీదుగా బేతంపూడి నుంచి నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.1.80కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.4.00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయిగూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ.70లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ.1కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషిచేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పుననిర్మాణానికి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ.16.70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల పల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషిచేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.

## బొడ్రాయి ప్రతిష్ఠ లో పాల్గొన్న చించోడ్ అభిమన్యురెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 22: రాజాపూర్ మండల్ ముదిరెడ్డిపల్లి గ్రామ ఆమ్లెట్ విలేజి నందిగామ గ్రామంలో పోచమ్మ, పోతురాజు, నాగులు, బొడ్రాయి దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమంలో దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, ఆయన నాయనమ్మ కీ.శే. రేణుకదేవి జ్ఞాపకర్ధంతో పోచమ్మ అమ్మవారి దేవాలయన్ని సొంత ఖర్చులతో అభిమన్యు రెడ్డి నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువలతో, సన్మానించి సహాయ సహకారాలు అందించినందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.





## మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృ వియోగం

### అనారోగ్యంతో మృతి చెందిన గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ.

### నర్సమ్మ భౌతిక కాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ అక్టోబర్ 22(వాయిస్ టుడే)కరీంనగర్ లోని క్రిస్టియన్ కాలనీలో ఈ రోజు ఉదయం మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల నర్సమ్మ అనారోగ్యం తో మృతి చెందారు. గంగుల నర్సమ్మ భౌతిక కాయానికి నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నర్సమ్మ మరణం పట్ల గంగుల కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మేయర్ తో పాటు పలువురు కార్పోరేటర్లు, టీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## కరీంనగర్ కమీషనరేట్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

కరీంనగర్ అక్టోబర్ 22(వాయిస్ టుడే)పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్ధం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు , వజ్ర వాహనాలను మరియు కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ (ఏ ఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి , కుమార స్వామి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియం పనులు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ అక్టోబర్ 22(వాయిస్ టుడే)సైన్స్ మ్యూజియం పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంను అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మ్యూజియంలోని గదుల్లో మైనర్ రిపేర్లు, పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. సోలార్ వ్యవస్థ నమూనా మాదిరి ఒక గదిని రూపొందించాలన్నారు. బయో లిమినస్ గదిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డైనోసార్ బొమ్మను ఖాళీ స్థలంలోకి తరలించాలన్నారు.అనంతరం గదుల డిజైన్లపై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.




## విద్యార్థులు ఎక్కడ....? తల్లిదండ్రులు ఆందోళన

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22 : నిర్మల్ జిల్లా బైంసా పట్టణ కేంద్రంలోని శాస్త్రి నగర్ లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లో నుండి రాకేష్ చరణ్ కేశవ్ ఈశ్వర్ అనే నలుగురు విద్యార్థులు మంగళవారం ఉదయం అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది ఇది తెలుసుకున్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ హాస్టల్ బాట పట్టారు దీంతో పలువురు ప్రజా సంఘ నాయకులు పలు పార్టీ నాయకులు చేరుకుని అక్కడే ఉన్న వార్డెన్. వాచ్మెన్ ను ప్రశ్నించారు..? అదృశ్యమైన విద్యార్థుల గురించి సమాచారాన్ని పై స్థాయి అధికారులకు తెలుపడంలో స్థానిక వాచ్మెన్ వార్డెన్ నిర్లక్ష్య ధోరణి వహించారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల ప్రకారం విద్యార్థుల మధ్య నిన్న రాత్రి గొడవ జరిగినట్టు అక్కడ మరో విద్యార్థి పేర్కొన్నారు ఉదయం పిల్లలకు పాలు అందించే క్రమంలో వాచ్మెన్ గమనించడం తో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన స్థలానికి పట్టణ సీఐ గోపీనాథ్ చేరుకుని తల్లిదండ్రులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం విద్యార్థులు ఎక్కడికి వెళ్లారు..? తెలియకపోవడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.! ఇలాంటి నిర్లక్ష్యపు వార్డెన్ వాచ్మెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ సిఐ గోపీనాథ్ విచారణలో భాగంగా తల్లిదండ్రులను వాచ్మెన్ ను వివరాలు తెలుసుకొని. పిల్లల ఆచూకీ కోసం చర్యలు ప్రారంభించారు

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 23 అక్టోబరు 2024



## గ్రంధాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా పదవీ ప్రమాణం చేసిన వంగవీటి రామారావు**

**కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీమంత్రి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట ,అక్టోబర్22 వాయిస్ టుడే (ప్రతినిధి). గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలని అలాంటి గ్రంధాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి, మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్గా వంగవీటి రామారావుచే పదవి ప్రమాణ స్వీకారోత్సవం జరిపించి వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరి విజ్ఞానాన్ని పెంపొందించడానికి గ్రంధాలయాలు ఉపకరిస్తాయన్నారు.గ్రంధాలయాలు తండ్రిలా ఆదేశించి తల్లిలా లాలించి గురువులా బోదించి మిత్రుడిలా ఆదుకుంటాయన్నారు. సమాజ వికాసానికి మూల స్తంబాలుగా గ్రంధాలయాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు తమ పిల్లలకు గ్రంధాలయాలకు వెళ్ళడం అలవాటు చేయాలన్నారు.గ్రంధాలయాల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు గ్రంధాలయాలకు గ్రామ పంచాయితీలు, మున్సిపాల్టీల నుంచి రావాల్సిన సెస్ వచ్చేలా కృషి చేసి అభివృద్ధికి పాటుపడుతామన్నారు గ్రంధాలయాల్లో పుస్తకాలతో పాటు కంప్యూటర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా వంగవీటి రామారావుతో పదవి ప్రమాణం చేయించి బాధ్యతలను అప్పగించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్, సాగర్ లెఫ్ట్ కెనాల్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, జిల్లా గ్రందాలయ కార్యదర్శి బాలమ్మతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంధాలయ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నాయకులు, పాఠకులు పాల్గొన్నారు.



## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న పోలీసు శాఖ ఉద్యోగి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్

**జన్మదినం సందర్భంగా 25వ సారి రక్తదానం....**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

కామారెడ్డి వాయిస్ టుడే : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీ చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ పోలీస్ శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని తన జన్మదినాన్ని పురస్కరించుకొని 25వసారి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించడమే కాకుండా, దేశంలో అత్యున్నత విద్య అయినా జంతు శాస్త్రంలో డాక్టరేట్ ను సాధించడమే కాకుండా,మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం జరిగిందని గతంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం పరమల్ల గ్రామంలో రక్తదాన శిబిరాలను నిర్వహించి 149 మెట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని,రక్తదాన సేవా కార్యక్రమాలతో పోలీసు శాఖలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని రక్తదాత డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరపున అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో బహుజనుల జెఏసి ఆధ్వర్యంలో కొమరం భీం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోడియం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ% శ్రీనివాస్, ఏఈడబ్ల్యుసిఏ ఉద్యోగ సంఘాల నాయకులు వర్స లక్ష్మణ్, దళితహక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు ఎండి అఫ్సర్ ఖాన్, బీసీ రిజర్వేషన్ సాధనసమితి నాయకులు తాళ్ళపల్లి రాజూగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల జన్మహక్కు జల్ జంగల్ జమీన్ అని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో ఆదివాసీలకు స్వయంపాలన ఉండాలని, నిజాం సర్కారు పాలనలో మగ్గిపోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల స్వేచ్ఛ,హక్కుల కోసం నిజాం ప్రభుత్వం పై తిరుగుబాటుచేసి రజాకార్ల సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన ఆదివాసీల ఆరాధ్యదైవం, విప్లవవీరుడు, గోండు బెబ్బులి, కొమరం భీం అని వారి త్యాగాలను, పోరాట స్ఫూర్తిని కొనియాడారు. భవిష్యత్తులో కొమరం భీం ఆశయాలకు అనుగుణంగా అందరూ ఐక్యమై తమ హక్కుల సాధన కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటి పద్మ, బండ వెంకటేశ్వర్లు, చింత సుజాత, మాజీ ఉప సర్పంచ్ లు చింత నాగమణి, మహేష్, తాటి తిరుమలేశ్, వజ్జ చందు, కుంజ సూరిబాబు, ఎండి అయుబ్ ఖాన్, పూణె%శీ% రుక్మిణి, పోతమ్మ, నాగమ్మ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.





## గంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ సమీప బంధువు,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి నర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర మంగళవారం రాత్రి కరీంనగర్ లోని గంగుల నివాసానికి వెళ్లి నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నర్సమ్మ కుమారులు గంగుల సుధాకర్, గంగుల వెంకన్న, వారి కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు ఓదార్చారు, పరామర్శించారు,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, ఎంపీ రవిచంద్ర కుమారుడు నిఖిల్ చంద్ర కోడలు అనీల,సమీప బంధువులు ఆకుల రాజయ్య,బర్మా చక్రపాణి తదితరులు నర్సమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ప్రతి ఇల్లు మరుగుదొడ్డి వాడాలి



కామారెడ్డి (వాయిస్ టుడే) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ కామారెడ్డి జిల్లాను ఓ డిఏ ప్లస్ మోడల్ గా తీర్చిదిద్దాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కచ్చితంగా మరుగుదొడ్డి ఉండాలి ఇంకా ఏదైనా గ్రామంలో మరుగుదొడ్లు కట్టుకోకుండా మిగిలిపోయిన వారు ఉంటే నిర్మించుకోవాలి గ్రామంలోని అన్ని గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు కలిగి ఉండాలన్నారు.




## స్కాలర్ షిప్‌లు ప్రభుత్వం బిక్ష కాదు.. విద్యార్థుల హక్కు

**ఎబివిపి ఆద్వర్యంలో కలక్టరేట్ ముట్టడి**

**పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

వాయిస్ టుడే అక్టోబర్ 22 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) ఎబివిపి సిద్దిపేట జిల్లా ఆద్వర్యంలో కలక్టరేట్ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వివేక్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని . స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తున్నది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబివిపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిత్య , పవన్, నగర కార్యదర్శులు రాకేష్, పర్శురాం, రాజేష్, రాహుల్, ఫణీంద్ర, సంతోష్, జస్వంత్, భాను, రాజు, బాలు, అక్షిత్,సంజయ్, భీమన్న,లక్ష్మీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.



## మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలి: ఆత్రం సుగుణక్క

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 22: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఈనెల 18,19,20 తేదీల్లో ఢిల్లీలోని జవహర్ భవన్ లో జరిగిన "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతంగా పూర్తయిందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.ఈమేరకు మంగళవారం ఉట్నూర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.మహిళలకు సాధికారత కల్పించడం,రాజకీయాల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడం, సమానత్వం మరియు మార్పు వైపు మార్గం సుగమం చేయడం లక్ష్యంగా భారతీయ యువజన కాంగ్రెస్ నేతృత్వంలోని "శక్తి అభియాన్",ఇందిరా ఫెలోషిప్ పని చేస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలను బలోపేతం చేయటం కోసమే ఏడాది క్రితం రాహుల్ గాంధీ "శక్తి అభియాన్" కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే ఢిల్లీలో మూడు రోజులపాటు జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొని దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలతో ముచ్చటించి పలు సూచనలు చేశారని పేర్కొన్నారు. ఆదివాసి గిరిజన మహిళలను అన్నీ రాజకీయ రంగంలో ప్రోత్సహించడం, వారిని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంపై తనతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా చర్చించారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే 25 శక్తి అభియాన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రాబోవు రోజుల్లో గ్రామ గ్రామాన కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో త్వరలో శక్తి అభియాన్ దేశస్థాయి సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి రాహుల్ గాంధీ ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలు 'శక్తి అభియాన్'లో చేరాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించటానికి ఈ కేంద్రాలు ఒక వరం లాంటివని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు బండారి కవిత,రాజమ్మ, ఆశమ్మ,కమల తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి నృసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్సీ నీ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి, అనంతరం ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అదజేశారు.

# సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

**పత్తి రైతులను దళారుల నుండి కాపాడాలి**

**సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో**



వాయిస్ టుడే అక్టోబర్ 22( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ): సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతం లో రైతులు పండించే పత్తి నీ కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారంగా పత్తి కొనుగోలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగర వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక తహశీల్దార్ మహమ్మద్ సమీర్ ఖాన్ కి సిపిఎం పార్టీ మండల పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో మెమొరాంను అందజేయడం జరిగింది. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో రైతులు పత్తి పంటను ప్రధాన పంటగా ఎంచుకొని వేలాది ఎకరాల్లో సాగు చేయడం జరిగిందని. ఎండనక, వాననక రైతులు కష్టపడి వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారని నేడు పత్తి పంట చేతికందే దశలో అమ్మకానికి రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీప్రభుత్వం పత్తి మార్కెట్ ను ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీలు తమ ఇష్టం వచ్చిన రీతిలో పత్తికి ధర నిర్ణయించి రైతులను నిలువెల్లా దోసుకుంటున్నారని,దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతు ఆవేదన చెందుతున్నారు. కష్టపడి పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని దళారీలు పెట్టిన ధరకు తమ పంటను గత్యంతరం లేక వదిలేసి పోతున్నారని ఇదే రకంగా కొనసాగితే వేలాది రూపాయలు అప్పులు తెచ్చి తమ పత్తి పంటకు పెట్టుబడి పెట్టి పెట్టుబడి సైతం తిరిగిరాని పరిస్థితుల్లో రైతులు నష్టపోయి విధి లేని పరిస్థితుల్లో అప్పులు కట్టలేక అసహనానికి గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని చేర్యాల ప్రాంత రైతుల ఇబ్బందులను, బాధలను గుర్తించి వెంటనే ప్రభుత్వం స్పందించి సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలను చేపట్టి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. లేనిపక్షంలో ఈ ప్రాంత రైతులను ఏకం చేసి సిపిఎం పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని సిపిఎం, రైతు సంఘం నిర్వహించే ఈ ఆందోళన పోరాటాల్లో పత్తి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, ఎండి కరీం, గుండ్ర రవీందర్, పోన్నమైన సిద్ధులు, గర్నపెల్లి చంద్రం, యాడారం బ్రహ్మయ్య,కొమ్ముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికుల వ్యవస్థ లేకుండా చూడాలి..

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి..**

**కమిటి సభ్యులు సమక్షంలో గోడ ప్రతులను ఆవిష్కరణ**

**బాల కార్మికులను గుర్తించేందుకు పోలీసుల సహకారం**

**గుర్తించిన బాల కార్మికులకు వైద్య పరీక్షలు ఏర్పాటు**



రాజమహేంద్రవరం, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, దీనికోసం క్షేత్ర స్థాయిలో దుర్బలమైన ప్రాంతాల పై మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ పి ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలక్టర్ ఛాంబర్ లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక, సామాజిక నేపథ్యం కారణంగా సమాజంలో నేడు బాల కార్మిక వ్యవస్థ అంతర్లీనంగా ఉందని, బాల కార్మికులు లేకుండా చూడడంలో మరింత జాగృతితో కమిటి సభ్యులు పనితీరు చూపాల్సి ఉందన్నారు. ప్రజలను ఆమేరకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమాజంలో ఎంత జాగృతి తో కూడిన కార్యక్రమాలు నిర్వహించినా ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉందన్నారు. ప్రధాన కూడళ్ళలో బిక్షటన, చేపల చెరువులు, హెూటల్స్, జాతీయ రహదారి లోని డాబాలు, కంపెనీల్లో, మెకానిక్ షెడ్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పని చేస్తున్నట్లు అనేక సందర్భాల్లో గమనించినట్లు చెప్పారు. అటువంటి చోట్ల బాల కార్మికులు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పలు సందర్భాల్లో గుర్తించిన దుర్బలమైన ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, తగిన విజిలెన్స్ చేపట్టాల్సి ఉందన్నారు. బాల కార్మికులును గుర్తించిన సమయంలో ఆయా రోజుల్లో కమిటీ సభ్యులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కమిటీ అధ్వర్యంలో వైద్య అధికారుల సమక్షంలో వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్ళ ఇతర ప్రధాన ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కోసం నిఘా పెట్టినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు తరచుగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విజిలెన్స్ సాధారణ తనిఖీలా కాకుండా ఫలవంతంగా ఉండాలనీ కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. 14 ఏళ్లు వయస్సు నిండని బాల కార్మికులు వివిధ పని చేస్తున్నట్లు గానీ భిక్షాటన చేస్తునట్లు గానీ ప్రజల దృష్టికి వొస్తే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కార్మిక శాఖ సహాయ లేబర్ కమిషనర్ బి ఎస్ ఎమ్ వలి తెలిపారు. 94925 55064 , 949255 55065 , 94925 55066 , 94925 55067 నంబర్ల కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. వివరాల ఉంచుతామన్నారు. సమావేశంలో సమన్వయ కర్త, సహాయ కార్మిక కమిషనర్ బి.ఎస్.ఎం.వల్లి, శిశు సంక్షేమ కమిటీ చైర్మన్ పి. సూర్య ప్రభావతు, ఆర్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎస్ వి .రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా జె..సంధ్య, ఎస్-ఎస్ఎ అధికారి డి.ఎస్తేర్ రాణి, జిల్లా ప్రొబేషనరీ అధికారి జె.ప్రసాద్, డిఎల్ఎస్ఎ ప్రతినిధి బి.వీర్రాజు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కుం.జి.స్వాతి. , ఎస్ ఐ ఎల్.కనక రాజు, సహాయ కార్మిక అధికారులు ఇతర కమిటి సభ్యులు ఉన్నారు.



## మహిళా రక్షక టీంను అభినందించిన ఎస్పీ

రాజమండ్రి, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా రక్షక్ టీం సిబ్బందిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ తన కార్యాలయంలో రక్షక టీం సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.




## పదవి విరమణ పొందిన అధికారికి సన్మానం

మందమర్రి అక్టోబర్ 22 (వాయిస్ టుడే) మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జి.ఎం దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈనెల పదవీ విరమణ పొందుతున్న ఎండి జైనుల్లాబద్దీన్ జిఎం సర్వే కార్పొరేట్ ను ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

**400 గ్రాముల గంజాయి ఒక మొబైల్ స్వాధీనం**

మందమర్రి అక్టోబర్ 22 (వాయిస్ టుడే) గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు మందమర్రి సీ.ఐ శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో మందమర్రి అదనపు ఎస్.ఐ ఎన్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మందమర్రి కి చెందిన ముగ్గురు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోయారు. వారిని పట్టుకుని తనిఖీ చేయగా వారి వద్ద 400 గ్రాముల గంజాయి వాటి విలువ రూ.12,500 ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. పైన తెలిపిన వ్యక్తులపై ఎన్.డిపి.ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీ.ఐ శశిధర్ రెడ్డి తెలిపారు.



## సిఈఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 22) సింగరేణి సేవాసమితి అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని బుధవారము మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ నందు నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ড% ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాధ మహర్షి( ఫోన్ నెం: 9849574706) చే ఈ యొక్క ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, డాక్టర్ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియజేసారు. కావున కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం (పర్సనల్) వెల్ఫేర్ %ড% ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ కోరారు.

## ఆటో డ్రైవర్ను సత్కరించిన ఎస్పి



రాజమండ్రి, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసులో సక్రమమైన సమాచారాన్ని జిల్లా పోలీస్ కి సరైన సమయంలో అందించి, బాలికలను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడంలో ఎంతగానో సహాయపడిన దేవరపల్లికి చెందిన కోటేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ ను జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం తన కార్యాలయంలో ఎస్పీ ఆటో డ్రైవర్ కోటేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించి, సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ కోటేశ్వరరావును స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా తమ బాధ్యతగా తెలిసిన సమాచారాన్ని జిల్లా పోలీసులకు అందించి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ద్వారకాతిరుమలలో అక్టోపస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



ద్వారకాతిరుమల, అక్టోబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి అనుకోని విపత్తులు ఎదురై ఉగ్రవాద లేదా ఇతర సంఘవిద్రోహసంస్థలు దాడులు జరిపినపుడు వాటిని సమర్ధవంతముగా తిప్పి కొట్టేందుకు వీలుగా స్థానిక పోలీసులు, ఆక్టోపస్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. 21 వ తేది అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు ఆక్టోపస్,స్థానిక పోలీసులు , ఏ ఆర్ సి పి యల్ పార్టీ అన్ని రాష్ట్రాల హెూల్డర్లతో కూడిన రెవెన్యూ, వైద్య, అగ్నిమాపక, విద్యుత్ మరియు నీటి కార్మికులు ఈ "మాక్ డ్రిల్" లో పాల్గొన్నారు. అధికారులు మరియు సిబ్బందితో నిర్వహించిన ఈ "మాక్ డ్రిల్" లో ఆక్టోపస్ అదనపు ఎస్పీ రాజ రెడ్డి , ఆక్టోపస్ డి.ఎస్.పి ఎన్. వి రమణ, భీమడోలు ఇన్స్పెక్టర్ యు జి విల్సన్, ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ బాబు పోలీస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**హుస్నాబాద్ బి ఆర్ ఎస్ నాయకులు డిమాండ్**

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 22: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కేంద్రం లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిన్నటి రోజున కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. నిన్నటి రోజున కురిసిన వర్షం తో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని బి ఆర్ యస్ పార్టీ పక్షాన ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వన్నిడిమాండ్ చేశారు .అదేవిధంగా మార్కెట్ యార్డ్ లోకి ధాన్యాన్ని తీసుకొచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతూ హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి గారికి బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రన్ని ఇవ్వడం జరిగిందన్నా రు ఈ కార్యక్రమంలోహుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పార్టీ అధికార ప్రతినిధి మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## షాద్నగర్ అసెంబ్లీ బిఎస్పి అధ్యక్షునిగా సొంటె శ్రీనివాస్

షాద్ నగర్ /వాయిస్ టుడే /అక్టోబర్ 23: కేశంపేట మండలంలోని కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శ్రీనివాస్ ను బహుజన్ సమాజ్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ , రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక రమేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గంలోని సీనియర్ మరియు ముఖ్యమైన నాయకులతో షాద్నగర్ నియోజకవర్గం లోని స్థానిక కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, సొంటె శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బిఎస్పి షాద్నగర్ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్ మాట్లాడుతూ షాద్నగర్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, నాకు ఈ పదవి రావడానికి కారకులైన రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి నియోజకవర్గ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పి లింగం , గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదిపాక ఆశీర్వాదం, గాదెపాక మోజెస్, తుప్పరి కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, దోమ హరికుమార్, శివగల ఆంజనేయులు, కొండేటి మహేందర్, కొండేటి శరత్, నీరటి రాజు, మొగిలిగిద్ద జయప్రకాష్, దొడ్డి చందు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కుమరం భీం జయంతి

**ఆదివాసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి.**

**తుడుందేబ్బ ఆధ్వర్యంలో ఘనంగా కుమరం భీం జయంతి 124వ జయంతి వేడుకలు.**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 22) మంగళవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందేబ్బ )ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం లో 124 వ జయతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ రోజు గొండ్ బెబ్బిలి కుమరం భీం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భీం పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాటం కొనసాగించాలని ,ఆదివాసీలు అన్ని అన్ని విధాల నష్ట పోతున్నారని చట్టాలు హక్కులు విద్య కు దూరం అవుతున్నారని అన్నారు, పాలకులు ఆదివాసీల పై సవితి తల్లి ప్రేమ చూపిస్తూ ఏజెన్సీ ప్రాంత వరరులను నిలువు దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు వీటి అన్నిటికీ ఉద్యమం తో నే హక్కులు సాదించుకోవాల్గుతం అని కావున ఆదివాసీలు ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమంకావలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.హక్కులకొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలి అనే కుట్రతో కొత్తగూడెం పాల్వంచ ను కలిపి మరికొన్ని ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలి అని కుట్రలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని అందుకు ఆదివాసీలు ఐక్య ఉద్యమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మినర్సు ఉపాధ్యక్షులు బడిసా మోహన్, దారబోన రమేష్,చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరేం కృష్ణ , బంగాటుచేలక మాజీ సర్పంచ్ బొర్రా శంకర్ , సీతారాం పురం మాజీ ఉపసర్పంచ్ తాటి పుల్లయ్య, వట్టం కార్తీక్, బండ రాజేష్, బడిశ మహేష్, కుర్సం లక్ష్మినర్సు, ఈసల దేవేందర్పాల్గొన్నారు.

## కరెంట్ షాక్తో యువకుడి మృతి

మందమర్రి అక్టోబర్ 22 (వాయిస్ టుడే) : మందమర్రి పట్టణంలోని సెకండ్ జోన్ లో మంగళవారం విషాదం చోటు చేసుకుంది. సెకండ్ జోన్ కు చెందిన గోగుల సత్య అన్వేష్ (22) అనే యువకుడు కరెంట్ షాక్ తో మరణించాడు. ఉదయం స్నానం చేసి ఇంటి ఆవరణలో ఉన్న తీగలపై టవల్ ఆరవేస్తుండగా ఆ తీగకు ప్రమాదవశాత్తు కరెంట్ సప్లై ఉండడంవల్ల షాక్ తగిలి కింద పడిపోయాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతుడి తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఏఎస్.ఐ మల్లేష్ తెలిపారు.

## ఏరియాలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 22) ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. "మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని బుధవారం 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ నందు, ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని కొత్తగూడెం జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాదుకు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఫోన్ నెంబర్ 9849574706 గారిచే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించబడనని డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభపక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్, ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్ధతులు సూచనలు, సలహాలు ఇస్తారని తెలియజేశారు. కావున కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కొత్తగూడెం జిఎం ఎం. షాలెం రాజు కోరారు.

## బంగారు పతకం సాధించిన పోలీస్ జాగిలం ు "జూనో" ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 22 : ఈ నెల 16 నుండి 19వ తారీకు వరకు హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లోజీవ్స్)ను కనిపెట్టే విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జిల్లా పోలీస్ జాగిలం జూనో ను ఈరోజు ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో "జూనో" అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు.జూనో హ్యాండ్లర్ హుస్సేన్ ను కూడా ప్రశంసించారు.ఇదే విధంగా జాతీయస్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణను ఇప్పించాలని సూచించారు.ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనో కు ఎస్పీ రివార్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.